# డైలీ చాక్లెట్లు తింటున్నారా!

చాక్లెట్లు అంటే అందరికీ ఇష్టమే. చిన్న పిల్లల నుంచి పెద్ద వాళ్ల వరకు అందరూ కూడా వీటిని చాలా ఇష్టంగా తింటారు. పిల్లలు అయితే ఫుడ్ లేకపోయిన ఉంటారు. కానీ ఈ చాక్లెట్స్ లేకుండా అసలు ఉండలేరు. అయితే వీటిని అధికంగా తినకూడదు. తింటే అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు అంటున్నారు. చాక్లెట్స్ తినడానికి స్వీట్‌గా, టేస్టీగా ఉంటాయి. దీంతో ప్రతి ఒక్కరూ వీటిని తినడానికి ఇష్టపడతారు. ఏ పదార్థాన్ని అయిన కాస్త లిమిట్‌లో మాత్రమే తినాలి. అతిగా తింటే అనారోగ్య సమస్యలు తప్పవు. అయితే అందరూ ఎంతగానో ఇష్టపడే చాక్లెట్లను రోజూ అధికంగా తింటున్నారా.. అయితే మీ ఆరోగ్యం డేంజర్‌లో పడుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరి దీనివల్ల కలిగే అనారోగ్య సమస్యలు ఏంటి? రోజుకి ఎన్ని చాక్లెట్లు తినాలో తెలుసుకుందాం. చాక్లెట్స్‌లో చాలా రకాలు ఉన్నాయి. వీటిని అందరూ ఇష్టంగా తింటారు. పిల్లలు అయితే పొద్దున్న లేచినప్పటి నుంచే ఇవి కావాలని మారాం చేస్తుంటారు. దీంతో తల్లిదండ్రులు కొన్నిసార్లు ఇచ్చేస్తుంటారు. అయితే పిల్లలకు వీటిని ఎక్కువగా ఇవ్వకూడదు. అధికంగా వీటిని తింటే అనారోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అతిగా చాక్లెట్లు తింటే జీర్ణ సమస్యలు వస్తాయని వైద్యులు అంటున్నారు. వీటితో పాటు మలబద్దకం, కడుపు ఉబ్బరం, తిమ్మిరి, కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి.



ఎందుకంటే చాక్లెట్లలో కొవ్వు, కెఫిన్, చక్కెర అధికంగా ఉంటాయి. వీటిని ఎక్కువగా తినడం వల్ల జీర్ణం కాదు. అలాగే ఇవి పేగులో హానికరమైన బ్యాక్టీరియా పెరిగేలా చేస్తుంది. దీనివల్ల ఇన్ఫెక్షన్లు రావడం, పొట్టలో పురుగులు కావడం వంటివి అవుతాయి. చాక్లెట్లు తింటే యాక్టివ్‌గా ఉంటారు. కానీ మేలు కంటే అనారోగ్య సమస్యలే ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా వీటిలో అధిక మొత్తంలో షుగర్ ఉంటుంది. దీన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఓవర్‌లోడ్ అవుతుంది. దీంతో కొంతమందిలో రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఎక్కువగా తినడం వల్ల చిరాకుగా ఉండటం వంటివి జరుగుతాయి. వీటివల్ల బరువు పెరగడం, టైప్ 2 డయాబెటిస్, అధిక రక్తపోటు వంటి సమస్యలు కూడా వస్తాయి. కొన్ని చాక్లెట్లలో పురుగులు ఉంటాయి. వీటిని వల్ల అనారోగ్య బారిన పడతారు. అలాగే దద్దుర్లు, వాపు వంటి సమస్యలు కూడా వస్తాయి. చాక్లెట్లలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి అంత మంచిది కాదు. దీనివల్ల మూత్రపిండాల వ్యాధి వచ్చే ప్రమాదం ఉంది. మహిళలకు అయితే మొటిమలు వచ్చే ప్రమాదం ఉంది. వీటి తయారీకి పాలు, కోకో బటర్ వంటివి వాడుతారు.


# సిజేరియన్ తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

తల్లి కావడమనేది గొప్ప వరం. ప్రెగ్నెన్సీలో ఉన్నప్పటి నుంచే మహిళలు చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. అయితే అప్పట్లో ఎక్కువగా సాధారణ డెలివరీలు అయ్యేవి.కానీ ప్రస్తుతం ఎక్కువగా సిజేరియన్ డెలివరీలు అవుతున్నాయి. కొంతమంది అయితే ప్రస్తుతం ముహూర్తాలు చూసుకుని మరి సిజేరియన్ చేయించుకుంటున్నారు. నార్మల్ డెలివరీ అయితే కొన్ని రోజులకే ఫ్రీ అయిపోతారు. కానీ సిజేరియన్ అలా కాదు. దీని తర్వాత చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే ఎన్నో సమస్యలు వస్తాయి. అలాగే కోలుకోవడానికి కూడా కొంత సమయం పడుతుంది. అయితే సిజేరియన్ తర్వాత మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో చూద్దాం. సిజేరియన్ తర్వాత మహిళలు చాలా విశ్రాంతి తీసుకోవాలి. బరువు గల వస్తువులు మోయకూడదు. సిజేరియన్ అయిన కొన్ని రోజుల వరకు నొప్పి, వాపు ఉంటాయి. వీటిని తగ్గించుకోవడానికి డాక్టర్ ఇచ్చే మందులను వాడాలి. కోత ప్రాంతంలో అప్పుడప్పుడు శుభ్రం చేసుకోవాలి. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు కాస్త అసౌకర్యంగా ఉంటుంది. కాబట్టి జాగ్రత్త వహించాలి. కొంతమందికి చీము కారడం వంటివి జరుగుతాయి. వీటివల్ల ఇన్ఫెక్షన్ సోకుతుంది. వెంటనే వైద్యుని సంప్రదించి చికిత్స తీసుకోవాలి. ముఖ్యంగా పండ్లు, కూరగాయలు, ప్రొటీన్లు, తృణధాన్యాలు, డ్రైఫూట్స్ వంటివి తీసుకోవడంతో పాటు వాటర్ ఎక్కువగా తాగుతుండాలి. కెఫిన్ వంటి పదార్థాలు, ఆల్కహాల్‌కు దూరంగా ఉండాలి. ఎక్కువగా పండ్లు, జ్యూస్‌లు, రాజ్మా, ఆకుకూరలు, శనగలు, ఉలవలు వంటివి తీసుకోవాలి.చాలామంది మహిళలకు డెలివరీ తర్వాత మలబద్దకం సమస్య వస్తుంది. దీనిని నయం చేయడం కోసం ఎక్కువగా ఫైబర్ ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. ఆరోగ్యానికి మేలు చేసే హెర్బల్ టీ, కొబ్బరి నీరు, పుదీనా టీ, గ్రీన్ టీ వంటివి తాగుతుండాలి. బయట దొరికే ఫాస్ట్ ఫుడ్స్ జోలికి అస్సలు వెళ్లకండి. సిజేరియన్ జరిగిన నెల రోజుల తర్వాత నడిచే ఓపిక ఉంటే.. వ్యాయామం, యోగా, మెడిటేషన్ వంటివి చేస్తుండాలి. చాలామంది మహిళలు డెలివరీ తర్వాత ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలతో బాధపడతారు. వీటి నుంచి విముక్తి పొందాలంటే యోగా, వ్యాయామం వంటివి తప్పనిసరి. అలాగే జీన్స్, లెగ్గింగ్స్ వంటి టైట్ దుస్తులు వేసుకోకూడదు. కొన్ని రోజులు భార్యాభర్తలు కలయికలో పాల్గొనకపోవడం మంచిది. దాదాపు కొన్ని నెలలు అయిన దూరంగా ఉండే బెటర్. కొంతమంది డెలివరీ తర్వాత వ్యక్తిగత సమస్యల వల్ల బాధపడుతూ పిల్లలను సరిగ్గా చూసుకోరు. అలాగే వాళ్ల ఆరోగ్యం కూడా చూసుకోరు. సరైన సమయానికి తినరు, నిద్రపోకపోవడం వంటివన్నీ చేస్తుంటారు. దీనివల్ల తల్లి ఆరోగ్యంతో పాటు బిడ్డ ఆరోగ్యం కూడా క్షీణిస్తుంది. మానసికంగా ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వాటి నుంచి బయటకు రావడానికి ప్రయత్నించాలి. ఏ సమస్య వల్ల ఇబ్బంది పడుతున్నారో.. వాటి గురించి ఆలోచించడం మానేయాలి. ఆ సమయంలో ఒంటరిగా ఉండకుండా కుటుంబంతో టైమ్ స్పెండ్ చేస్తే మీరు బయటపడతారు.




# ఐస్‌బాత్‌తో ప్రయోజనాలు..

సాధారణంగా సెలబ్రిటీలు ఆరోగ్యంగా ఉండటంతో పాటు అందంగా ఉండాలని ఎన్నో పద్ధతులు పాటిస్తుంటారు. సెలబ్రిటీలు ఏదైనా కొత్త పద్ధతిని ఫాలో అయిన, డ్రస్ లేదా స్కిన్ కేర్ టిప్ ఇలా ఏది చెప్పిన అది ట్రెండ్ అయిపోతుంది. అందరూ కూడా వాటి గురించి పూర్తిగా తెలుసుకోవాలని ట్రై చేస్తారు. దీనికోసం మొదటిగా గూగుల్‌ను ఆశ్రయిస్తారు. ఇలా సెలబ్రిటీలు రోజువారి అలవాట్లలో ఫేమస్ అయినవి చాలానే ఉన్నాయి. అయితే ఈ మధ్య కాలంలో సెలబ్రిటీలు ఎక్కువగా ఐస్ బాత్ చేస్తున్నారు. దీంతో అసలు ఈ ఐత్ బాత్ అంటే ఏంటని జనాలు తెగ గూగుల్‌లో సెర్చ్ చేస్తున్నారు. ఐస్ బాత్ చేయడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కేవలం శారీరకంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. వీటితో పాటు చర్మానికి కూడా ఐస్ బాత్ చాలా మేలు చేస్తుంది. ఇంతకీ ఈ ఐస్ బాత్ అంటే ఏంటి? దీనిని ఎలా చేస్తారు? ఎలా చేస్తే ప్రయోజనాలు ఉంటాయో మరి తెలుసుకుందాం. ప్రస్తుతం సెలబ్రిటీలు అనే కాకుండా సామాన్యులు కూడా ఐస్ బాత్ చేస్తున్నారు. ఐస్ బాత్ అంటే చల్లని నీటిలో స్నానం చేయడం. ఇలా ఐస్ బాత్‌లో స్నానం చేయడం వల్ల శరీరానికి బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయి. ఈ ఐస్ బాత్‌ను ఇమ్మర్షన్ లేద క్రయోథెరపీ అని కూడా అంటారు. అయితే ఈ ఐస్ బాత్‌లో దాదాపుగా 10 నుంచి 15 నిమిషాల పాటు ఉండాలి. అప్పుడే ఐస్ బాత్ ప్రయోజనాలు ఉంటాయి. కొందరు కండరాల నొప్పులతో ఇబ్బంది పడుతుంటారు. అలాంటి వాళ్లకి ఐస్ బాత్ చక్కగా ఉపయోగపడుతుంది. వ్యాయామం చేసిన తర్వాత ఐస్ బాత్ చేస్తే వాపులను కూడా తగ్గిస్తుంది. ఐస్ బాత్ వల్ల రక్తప్రసరణ బాగా జరుగుతుంది. చాలామంది ఈరోజుల్లో మానసిక సమస్యలు, ఒత్తిడి, ఆందోళన వంటి వాటితో ఇబ్బంది పడుతున్నారు. వీటిని తగ్గించుకోవడానికి ఐస్ బాత్ చేస్తే మంచి ఫలితం ఉంటుంది. ఎలాంటి టెన్షన్ లేకుండా సంతోషంగా ఉంటారు. ఐస్ బాత్ వల్ల కేవలం ఆరోగ్యం మాత్రమే కాకుండా చర్మాన్ని కూడా మెరుగుపరుస్తుంది. కొందరికి చర్మ సమస్యలు ఉంటాయి. ఐస్ బాత్ వల్ల అలెర్జీ వంటి చర్మ సమస్యలన్నీ తొలగిపోతాయి. అలాగే రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఈరోజుల్లో చాలా మంది నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారు.



# మనసు చెబుతుందని.. తెగ తింటున్నారా?

మీకు ఒక గమ్మత్తు విషయం తెలుసా? అసలు మీరు తినడం కోసం బతుకుతున్నారా? బతకడం కోసం తింటున్నారా? ఇందులో చాలా తేడా ఉంటుంది. ఓ సారి ఆలోచించండి.అదే పనిగా తినడం వేరు. బతకడం కోసం తినడం వేరు కదా. అది సరే గానీ ఆకలి వేసినప్పుడు తినేవారు వేరు కానీ ఏది తోచకుండా, విసుగు (బోర్) పుట్టినప్పుడూ తినడం వేరు కదా. ఇలాంటి వారు కూడా చాలా మంది ఉంటారు. చిప్సో, జంతికలో.. ఏదో ఒకటి నోట్లో వేసి తింటారు. విసుగు పుట్టినప్పుడు మెదడు కొంత హుషారును కోరుకుంటుంది కాబట్టి తినాలి అనిపిస్తుంది చాలా మందికి సో తింటారు. ఇలాంటప్పుడు ఏదో ఒకటి తినాలి అని చిరుతిండి వైపు దృష్టి మళ్లుతుంది. ఎప్పుడో అప్పుడంటే ఏమో గానీ తరచూ ఇలా తింటుంటే మీ పని అంతే ఇక. కేలరీలు తప్ప ఎలాంటి పోషకాలు లేని జంక్‌ఫుడ్‌తో తినడం వల్ల బరువు పెరగటం, మధుమేహం, గుండెజబ్బులు వంటి సమస్యలు వస్తాయి. అందుకే శరీరం పట్ల కాస్త జాగ్రత్త అవసరం. ఏమీ తోచనప్పుడు చిరుతిళ్ల వైపు చూడటం కన్నా ఇతర మార్గాలను ఎంచుకోవడం చాలా ముఖ్యం. మరి ఆ ప్రత్యామ్నాయాలు ఏంటో కూడా ఓ సారి చూసేయండి.నీరు తాగటం:ఆకలి వేస్తున్నట్టు అనిపిస్తుంది కానీ దాని కారణం దాహం అవచ్చు. కాబట్టి వెంటనే చిరుతిండి తినకుండా మీ చేతిలో ఉన్నా సరే వాటిని పక్కన పెట్టి ఓ గ్లాసు నీరు తాగి చూడండి. ఇలా చేయడం వల్ల చాలా సార్లు ఆకలి ఫీల్ ఎక్కువ ఉండదు.మనసును మళ్లించటం:విసుగు పుడితే.. మనసును దారి మళ్లించే ప్రయత్నం చేయాలి. ఇలా చేయడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది. అటూ ఇటూ నాలుగడుగులు వేయటం, ఇష్టమైనది ఏదైనా చదవటం, స్నేహితులతో మాట్లాడటం వల్ల మీకు చాలా ప్రయోజనాలు చేకూరుతాయి. ఇలా చేయడం వల్ల పదేపదే తినడం అనే కాన్సెప్ట్ పోతుంది కదా. ఏదైనా నమలటం: బబుల్‌గమ్, సోంపు వంటివి నోట్లో వేసుకుని నములడం వల్ల కూడా మీకు చిరుతిండి నుంచి అలవాటు తప్పుపోతుంది. అంతేకాదు, తక్కువ కేలరీలతో కడుపు నిండిన ఫీల్ వస్తుంది కాబట్టి ట్రై చేయండి. గ్లూకోజు స్థిరంగా: రక్తంలో గ్లూకోజు మోతాదులు తగ్గినప్పుడు చిరుతిండి తినకుండా ఆగటం కష్టమే అంటున్నారు నిపుణులు. అందువల్ల పీచు, ప్రొటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులతో కూడిన సమతులాహారం తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఆరోగ్యం మీ సొంతం. దీంతో రక్తంలో గ్లూకోజు మోతాదులు మరీ ఎక్కువ, తక్కువ కాకుండా బాలెన్స్‌గా ఉంటూ మీ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. హఠాత్తుగా చిరుతిండి తినాలనే కోరికా కూడా పోతుంది కాబట్టి టేక్ కేర్.



# డయాబెటిస్ ఉన్నవాళ్లు మద్యం సేవిస్తున్నారా!

ఈరోజుల్లో చాలామంది మద్యం తాగుతున్నారు. వయస్సు, జెండర్‌తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ఆల్కహాల్ సేవిస్తున్నారు. కొందరు పార్టీలు ఉన్నప్పుడు ఏదో లిమిట్‌గా తాగుతుంటారు. కానీ కొందరైతే సమయం సందర్భం లేకుండా ఎక్కువగా తాగుతుంటారు. దీనివల్ల అనారోగ్యం బారిన పడతారని తెలిసినా కూడా రోజు తాగుతుంటారు. ముఖ్యంగా మధుమేహం ఉందని తెలిసినా కంట్రోల్ చేసుకోకుండా మద్యం తాగుతారు. అయితే డయాబెటిస్ ఉన్నవాళ్లు మద్యం తాగడం వల్ల అనారోగ్య సమస్యలు ఎక్కువ అవుతాయి. డయాబెటిస్ ఉన్నవాళ్లు ఆహార విషయంలో తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే రక్తంలో షుగర్ లెవెల్స్ పెరిగిపోతాయి. అయితే డయాబెటిస్ ఉన్నవాళ్లు మద్యం తాగవచ్చా.. తాగితే ఎలాంటి సమస్యలు ఉంటాయో ఈ స్టోరీలో తెలుసుకుందాం. డయాబెటిస్ ఉన్నవాళ్లు ఆహార విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. కొంతమంది ఇవన్నీ పాటించకుండా ఫ్రెండ్స్‌తో పార్టీ లేదా ఏదైనా ఫంక్షన్ ఉంటే తాగేస్తారు. మధుమేహం ఉన్నవాళ్లు మద్యానికి దూరంగా ఉండాలి. మద్యం ఎక్కువగా సేవిస్తే వీళ్లలో కాళ్లు చేతులు తిమ్మిర్లు రావడం, మంటగా ఉండటం, ఏదో గుచ్చినట్లు నొప్పి రావడం వంటివి అన్ని జరుగుతాయి. అలాగే నాడులు దెబ్బతినడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. దాదాపుగా 30 శాతం రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. అలాగే బాడీ బాగా డ్యామేజ్ అవుతుంది. కిడ్నీలు, లివర్ దెబ్బతింటాయి. డయాబెటిస్ ఉన్నవాళ్లు తాగడం వల్ల వాళ్లకు రిస్క్ ఎక్కువగా ఉంటుంది. రక్తపోటు అధికం అవుతుంది. టైప్ 1 డయాబెటిస్ ఉన్నవాళ్లు అయితే అస్సలు మందు తాగకూడదు. వాళ్లలో ఈ సమస్య ఎక్కువగా ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మధుమేహం ఉన్నవాళ్లు మద్యం తీసుకోవాల్సి వస్తే చాలా తక్కువగా మాత్రమే తీసుకోవాలి. అది కూడా మద్యం తాగిన వెంటనే భోజనం చేయాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మద్యం తాగిన తర్వాత తింటే రక్తంలో షుగర్ లెవెల్స్ కొంతవరకు కంట్రోల్‌లో ఉంటాయి. ఎక్కువగా మద్యం సేవించి పూర్తిగా తినకపోతే గ్లూకోజ్ లెవెల్స్ ఎక్కువగా పెరిగిపోతాయి. దీంతో హైపోగ్లైసీమియాకు దారితీస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మద్యం తాగడమే ఆరోగ్యానికి హానికరం. కానీ అవన్నీ పట్టించుకోకుండా తాగుతుంటారు. మధుమేహం ఉన్నవాళ్లు సరైన సమయానికి ఫుడ్ తీసుకోవాలి. ఆరోగ్యానికి మేలు చేసే పదార్థాలు మాత్రమే తీసుకోవాలి. యోగా, వ్యాయామం, మెడిటేషన్ వంటివి చేస్తుండాలి. అప్పుడే డయాబెటిస్‌ను అదుపులో ఉంచవచ్చు. మద్యం తాగితే బాడీ డీహైడ్రేషన్ అవుతుంది. దీనివల్ల ఒక్కసారిగా కిడ్నీలు దెబ్బతినడం, మలబద్దకం వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు అంటున్నారు. కాబట్టి వీలైనంత వరకు మద్యానికి దూరంగా ఉండాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలి. రోజూకి సరిపడా 7 నుంచి 8 గంటలు నిద్రపోవాలి. అప్పుడే రక్తంలో షుగర్ లెవెల్స్ పెరగకుండా ఉంటాయి.



Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110